విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, జూలై 2025

భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో జీవితాన్ని అర్పించిన వెంగమనాయుడు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో తన జీవితాన్ని అర్పించిన విప్లవ నాయకుడు కామ్రేడ్ వెంగమానాయుడు 28వ వర్ధంతి సభ అనంతపురం సీపీఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాముల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జునలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ముందుగా దివంగ నేత వెంగమానాయుడు చిత్ర పదానికి పూలమాలలు వేసి వందలాదిమంది సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ వెంగమానాయుడు ఒక వ్యక్తి కాదు - ఒక ఉద్యమం. ఓ మనిషి కాదు - ఓ మార్గదర్శి. భూస్వామ్యాలకు భయపడని ధైర్యవంతుడు పేదల కోసం అంతులేని త్యాగశీలుడన్నారు. పార్టీ నిషేధ కాలంలో తన ఇంటిని పార్టీకి ఆశ్రయంగా మార్చారని "క్యాడర్ అంటే ఏమిటి? కమ్యూనిస్టు నాయకుడు అంటే ఎవరు?" అనే నిర్వచనానికి వెంగమానాయుడు ఒక్కరన్నారు. ఆయన జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కాలంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, 1977లో తుపాకులతో హత్యాయత్నం జరిగినా వెనక్కి తగ్గలేదన్నారు. కానీ ఆయన ఆలోచనలు, స్ఫూర్తి, విప్లవ మార్గం మాత్రం మట్టిలో కలవలేదని ఇప్పటికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. వెంగమానాయుడ జీవితం ప్రతి కార్యకర్తకు నిత్యాధ్యయన గ్రంథంగా మిగిలి పోయిందని ప్రజల కోసం అతనిలా పోరాడాలని సిపిఐ నాయకత్వానికి పిలుపునిచ్చారు. సిపిఐ సహాయ కార్యదర్శులు పి.నారాయణ స్వామి, సి.మల్లికార్జున, కామ్రేడ్ వెంగమా నాయుడు కుమారుడు పి.అజయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, బి.కేశవరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.పద్మావతి, సి.లింగమయ్య, బి.రమణలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.సంతోష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ.కుల్లాయ్ స్వామి, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి వైఎల్.రామాంజినేయులు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి వీ. కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు - పార్వతి ప్రసాద్, వరలక్ష్మి, జయలక్ష్మి, జానకి, యశోద, ఖుర్షిదా కార్యవర్గ సభ్యులు కె.అల్లిపీరా, జె. రామాంజినేయులు, ఎలుట్ల నారాయణస్వామి, ఈ.ప్రసాద్, చాందు బాషా, టీవీ టవర్ శీను, రాజు సూర్యనారాయణ, మంజునాథ్, జమీర్, రూరల్ సీపీఐ కార్యదర్శులు రమేష్, నరేష్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం

కామ్రేడ్ పి.వెంగమనాయుడు 28వ వర్ధంతి సందర్భంగా అనంతపురం నగరంలోని ప్రభుత్వ వైద్యశాల రోగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో

మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వి.కె. రంగారెడ్డి, ఎస్.తిరుపతయ్య, సూరి (ఎస్కేయు) వై.మధుసూదన్ రెడ్డి అన్న పి.నాగరాజు, బి.రామ్మోహన్, శంకర్ రెడ్డి, రిటైర్డ్ డిఇ రమణ, జగదీష్, కామ్రేడ్ వెంగమనాయుడు కుమారుడు అజయ్, న్యాయవాద సోదరులు హరినాథ్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పాత్రికేయ సోదరులు తలారి రామాంజనేయులు, రేపటి రామాంజనే యులు, మిత్రులు చంద్రమోహన్ రెడ్డి, వీరయ్య, అల్లాబకష్, సరిపుటి రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

14న కలెక్టరేట్ ఎదుట నిరసన జయప్రదం చేయండి

- సూపర్ సిక్స్ అమలు చేయండి
- ఏఐవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: గత ఎన్నికల సందర్భంగా కూటమి యువతకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే నెరవేర్చాలనే ప్రధాన డిమాండుతో రాష్ట్ర సమితి పిలుపు మేరకు, జూలై 14న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట యువకులు భారీ నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు నెలకు రూ. 3,000 భృతి, రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల ఖాళీలను తక్షణమే భర్తీ చేయడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటివి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలనే ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు నిచ్చిందని తెలిపారు. అదేవిధంగా అమరావతిని జీవనాధారంగా అభివృద్ధి చేసి 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం భావితరాన్ని మోసం చేయకుండా యువతకు ఇచ్చిన హామీల తక్షణమే స్పందించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ ధర్నాలు జిల్లా నలుమూలల నుంచి నిర్యద్యోగులు, యువజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కావాలి కొట్రేష్, జిల్లా ఉపాధ్యక్షులు ధనుంజయ, దేవేంద్ర నగర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, ఆనంద్ పాల్గొన్నారు..

బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-గుత్తి : స్థానిక పెన్షనర్స్ భవనంలో శనివారం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబూబాకర్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అబూబాకర్, కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సభ్యత్వాలు 180 వరకు నమోదు అయినట్లు పేర్కొన్నారు. డీ.ఏ బకాయిలు డి.ఆర్‌లు బకాయిలు వెంటనే చెల్లించాలని, వెలిడేషన్ సవరణను రద్దు చేయాలని కోరారు. ఈ సవరణ అమలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు మాత్రమే కాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యదర్శి రామ్ మోహన్ మాట్లా డుతూ పాలక వర్గానికి మూడేళ్ల కాలపరిమితి పూర్తయ్యింది ఉత్సాహంగా విశ్రాంత ఉద్యోగులు ఆగస్టులో జరిగే ఎన్నికల్లో పోటీ చేసేందుకు పేర్లు తెలియజేయాలని కోరారు.

పంచాయతీలు అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ పురోగతి సూచిక (పాయ్) శిక్షణా తరగతులకు ముఖ్య అతిథులుగా ఎంపీడీవో భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమిష్టి కృషితో ప్రజల భాగస్వామ్యంతో గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో నడపాలని సూచించారు. ఎంఓటి భాష, కేశవ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని శ్రీధరఘట్ట, ఉద్దేహాళ్ సహకార సొసైటీ చైర్మన్లు కొత్తపల్లి మల్లికార్జున, ఎర్రిస్వామి లు బాధ్యతలు చేపట్టినసందర్భంగా శనివారం ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను శాలవ కప్పి గజమాలతో సన్మానం చేశారు. తమపై నమ్మకం ఉంచి త్రిసభ్య కమిటీలో చైర్మన్‌గా బాధ్యతులు ఇచ్చినందుకు రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తు లబ్ధిదారులకు ఏమి అందలేదో తెలుసు కోవాలని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున. మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి చెరువు సంఘం అధ్యక్షులు క్రిష్ణ, పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోనే భాగ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోనే కాలనీలలో శనివాంం బాల్య వివాహాలు, ప్రెగ్నెన్సీ పై అవగాహన కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పిపి యూనిట్ హాస్పిటల్ వైద్య అధికారులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్‌లు మాట్లాడుతూ మగ పిల్లవాడే వారసుడు వంశోద్ధారకుడు అనే మూఢ నమ్మకాలు అపోహల కారణంగా స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నదని, దీనికి తోడు లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడబిడ్డని తెలితే భ్రూణ హత్యలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహం శారీరక, మానసిక ఆరోగ్యానికి హానికరమని, మాతా శిశు మరణాలు సంభవిస్తాయని తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ పద్మలత, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంఎ అసిస్టెంట్ రియాజ్, డేటా ఆపరేటర్ మోహన్, ఆషా పాల్గొన్నారు.

కసాపురంలో కేంద్ర సహాయ మంత్రి

విశాలాంధ్ర-గుంతకల్లు : కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారిని శనివారం కేంద్ర భారీ పరిశ్రమల సహాయ శాఖ మంత్రి భూపతి రాజ్ శ్రీనివాస్ వర్మని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, ఘన స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు. దేవస్థాన అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కుమారులు ప్రయోజకులు కాలేదని వ్యక్తి ఆత్మహత్య..

విశాలాంధ్ర-ఉరవకొండ : స్థానిక హమాలి కాలనీకి చెందిన హజరతయ్యా (52) శనివారం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ కుమారులు ప్రయోజకులు కాలేదని మనస్తాపం చెంది ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని చందన గ్రామ శివాలయం సమీపంలో శనివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ విజయ భాస్కర్ రెడ్డి మృతి చెందాడు. కర్నూలు జిల్లా, ప్యాపిలి నుండి ద్విచక్ర వాహనంపై పులివెందుల తాలుకా, సింహాద్రి పురం మండలం, తన గ్రామం చెర్లోపల్లికి బయలుదేరాడు. చందన శివాలయం సమీపంలో ఎదురుగా వస్తున్న ఓ కుక్కను తప్పించబోయి అదుపు తప్పి పక్కనున్న గోతిలో పడ్డాడు. సమీపంలోని రైతులు వచ్చి చూసే లోగా ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య అమరావతి ఫిర్యాదు మేరకు సిఐ ఈరన్న దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై 15న చలో విజయవాడ

- జయప్రదం చేయండి..
- ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

విశాలాంధ్ర, బ్యూరో-అనంతపురం: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా వేతనం ఇవ్వాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండు చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ నెల రోజుల నుండి మున్సిపల్ కార్మికులు న్యాయమైన సమస్యలపై పోరాటం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోంది తప్పా పరిష్కారా నికి ముందుకురాకపోవడం అన్యాయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.26 వేలు వేతనం ఇవ్వాలని చెబుతున్నా రాష్ట్రంలో నున్న కూటమి ప్రభుత్వం పాటించడం లేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు చేసే పనికి తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పార్కు వర్కర్లు,వాటర్ వర్కర్స్, లైటింగ్,ఆఫీస్ స్టాఫ్,వర్క్ ఇన్ స్పెక్టర్ లు అనేక రకాల పనులు చేస్తున్నారని కరోనా సమయంలో కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదనే కరోనాను లెక్కచేయకుండా పని చేసిన వారికి వేతనం పెంచకుండా ప్రభుత్వం అన్యాయం చేసిం దన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు కూడా మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. మున్సిపల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్లు మరియు వాచ్ మెన్లు దశాబ్దాల పాటు పనిచేస్తున్న రూ.4 వేలు మాత్రమే వేతనం ఇవ్వడం సరికాదన్నారు. ఫుల్ టైం వర్కర్లుగా గుర్తించి 21 వేలు వేతనం ఇవ్వాలన్నారు. 12వ పిఆర్సీ కమిటీ వేయాల్సి ఉండగా ఇప్పటివరకు కనీసం ఐఆర్ కూడా ఇవ్వలేదన్నారు.పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న 6 డిఏ లు వెంటనే ఇవ్వాలని డిమాండు చేస్తూ ఈ నెల 15 న ఛలో విజయవాడ కార్యక్రమానికి కార్మికులు తరలిరావాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వెలుగు కృష్ణుడు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, జిల్లా కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు నాగరాజు, సమితి సభ్యులు నాయుడు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ యాప్‌ల బెదిరింపులు వస్తే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయండి

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గం వ్యాప్తంగా బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెదిరింపు కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాల కోసం ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకొకసారి జాబ్ మేళాను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని, యువత ఆందోళన చెందవద్దని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఎక్కువ డబ్బులు తక్కువ సమయంలో సంపాదించ వచ్చనే ఆశతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ మాయలకు యువత ఆకర్షణకులోనై లక్షల రూపాయలు పోగొట్టుకొని, తల్లిదండ్రులకు, కుటుంబానికి ఆర్థిక భారం మోపుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యువత మానసిక ఒత్తిడికి గురి కాకుండా ధైర్యాన్ని పొందేలా మద్దతుగా తల్లిదండ్రులు ఉండాలని సూచించారు.అదే విధంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అక్రమ వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి, తిరిగి వసూలు చేయుటకు బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తే, వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కొంతమంది యువత బెదిరింపులకు భయపడి, ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారని, ఇది చాలా బాధాకరమన్నారు. బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండి చదువు, ఉద్యోగం, వ్యాపారంలో దృష్టి పెట్టాలన్నారు. ఏ సమస్య వచ్చినా భయపడకుండా ముందుకు రావాలని కోరారు.

కామ్రేడ్ వెంగమనాయుడి ఆశయాలు నెరవేరుద్దాం

సిపిఐ ఘన నివాళులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని నారాయణ స్వామి కాలనీలో కామ్రేడ్ వెంగమ నాయుడు 28వ వర్ధంతిని సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళు లర్పించారు. యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ వెంగమ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంగమ నాయుడు నిరుపేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు కూలీల పక్షాన, పేదల పక్షపాతిగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఎంతోమందికి ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనదే అన్నారు. ఆయన ఆశయాలను పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, జూటూరు బషీర్ ,గరిడి శివన్న, రామయ్య, వెంకటయ్య, చౌడప్ప, బాల చౌడయ్య, పల్లా కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ నాయకులు వెంకటస్వామి, మాబు, వెంగమ నాయుడు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వెంగమనాయుని వర్ధంతి

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం ఎదురుగా శనివారం సిపిఐ దాని అనుబంధ సంఘ నాయకులు. కామ్రేడ్ వెంగమ నాయుడు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగమ నాయని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి జే మల్లికార్జున మాట్లాడుతూ వెంగమ నాయుడు సీపీఐ జిల్లా కార్యదర్శిగా అహర్నిశలు పేదల కోసం పోరాడి భూములు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి జిల్లా నాయకులు రాజు కృష్ణ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి బి.నాగేంద్ర, సహాయ కార్యదర్శి మలరాయుడు సీనియర్ నాయకులు రమణ శ్రీరాములు రమణప్ప, తాలూకా నాయకురాలు నారాయణమ్మ, మండల నాయకులు ఖాసీం పీరా, వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు. గోవిందు. కాంతు. ఎర్రిస్వామి. తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ నాగరాజు శాస్త్రికి ఘన నివాళి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, మాజీ ఎస్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్‌టియు రాష్ట్ర నాయకులు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కామ్రేడ్ నాగరాజు శాస్త్రికి కుందుర్పి మండల కేంద్రంలోని తన ఇంటిలో సిపిఐ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, మాజీ ఎంపీపీ గిరిజ, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు వై.గోపాల్, నరసింహులు, మండల కార్యదర్శి శివలింగప్ప, కంబదూరు మండల కార్యదర్శి తిరుపాల్, సీనియర్ నాయకులు హరిదాసు, కుందుర్పి మండల సహాయ కార్యదర్శులు రామదాసు, ఈరన్న పట్టణ కార్యదర్శి శామ్యూల్, మహిళా సమాఖ్య కార్యదర్శి కవిత, సిపిఐ నాయకులు రఘువీర, రవి, శ్రీనివాసులు ఎస్ టి యు నాయకులు కృష్ణమూర్తి, రాధాకృష్ణ పాల్గొన్నారు

బీమా గడువు 30 వరకు పొడిగించాలి

విశాలాంధ్ర-బెలుగుప్ప: పంటల బీమా గడువు 30 వరకు పొడగించాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు కోరారు. నమోదు చేసుకోమని అధికారులు చెబుతున్నా రైతులు ఎక్కడ చెల్లించాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రీమియం చెల్లింపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బీమా ప్రీమియం వేరుశనగ ఎకరాకు రూ.640. పత్తి ఎకరాకు రూ.1900, చీనీకు రూ.2750, టమోటాకు రూ.1600 చెల్లించాల్సి ఉందన్నారు.ఇంత మొత్తం ప్రీమియం చెల్లించలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియం రద్దు చేసి, ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండల పరిధిలోని కొళగానహల్లి గ్రామానికి చెందిన అనంతరాజు అనే వ్యక్తిపై మైలాపురం గ్రామానికి చెందిన చింతకుంట విజయ్కుమార్రెడ్డిని బొమ్మనహాళ్ ఎస్ఐ నబీరసూల్ శనివారం అరెస్ట్ చేశారు. ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల మేరకు ఈ నెల 7న మైలాపురం గ్రామంలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం వల్ల అనంతరాజుపై గొడవపడి దాడి చేసి గాయపర్చాడు. దీంతో ఇరువర్గాల వారు పరస్పర దాడులు చేసుకున్నారు. ఆ రోజు ఎదురుదాడికి పాల్పడిన వారిని గురువారం 21 మందిని ఆరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. అనంతరాజుపై దాడికి పాల్పడడంతో విజయ్కుమారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని దీంతో శనివారం గ్రామంలోని తన ఇంటి వద్ద ఉండగా అరెస్టు చేశామన్నారు. దీంతో రాయదుర్గం కోర్టుకు హాజరుపరచినట్లు ఎస్ఐ తెలిపారు. ఏఎస్ఐ హనుమంతరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కలశ దొంగను అరెస్టు చేయాలి..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని కుడ్లూరు గ్రామంలో ఆనాటి ఈశ్వర దేవాలయం ఏర్పాటు చేసే సమయంలో కలశం ఏర్పాటు చేశారు, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మరెడ్డి, సర్పంచ్ శ్రీమతి రాళ్ళ రామలక్ష్మి గ్రామస్థులతో కలిసి ఈశ్వర దేవాలయ ఆలయాన్ని సందర్శించారు, కోట్ల విలువ గల కలశాన్ని దొంగిలించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

వేడి నీటి స్నానం చేస్తూ స్పృహ కోల్పోయిన ముగ్గురు బాలికలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలో రంగా వీధిలో శంకర్, శ్యామల దంపతులకు చెందిన కుమార్తెలు స్రవంతి(8) లలిత (9) మరియు బంధువుల అమ్మాయి శిల్ప (8) విద్యుత్తు గీజర్ ఆన్ చేసి బాత్రూంలోకి వెళ్లి డోరు వేసుకుని వేడి నీటితో స్నానం చేస్తుండగా బాత్రూంలో ఊపిరాడక ముగ్గురు బాలికలు అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఎంతసేపటికి బయటికి రాకపోవడంతో గమనించిన తల్లిదండ్రులు తలుపులు బద్దలుకొట్టి బాలికలను హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్య చికిత్సలు అనంతరం ముగ్గురు బాలికలు కూడా స్పృహలోకి రావడంతో ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డారు.

రోజ్‌గార్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక లేఖలు పంపిణీ

యువత సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం
కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

విశాలాంధ్ర-గుంతకల్లు : గుంతకల్లులో రోజ్‌గార్ మేళా కింద 88 మంది కేంద్ర ప్రభుత్వ నూతన ఉద్యోగులకు భారత ప్రభుత్వ భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ శనివారం గుంతకల్‌లోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ఇతర ప్రముఖుల సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలోని గుంతకల్, సికింద్రాబాద్ గుంటూరుతో సహా 47 ప్రదేశాలలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతీయ స్థాయిలో 16వ రోజ్‌గార్ మేళాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. గుంతకల్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్తా రైల్వే ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఇతర సీనియర్ అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రైల్వేలు, పోస్టల్, బ్యాంకింగ్ రంగాలలో 51000 మందికి పైగా నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి లభించిందని, ఈ యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వారు సేవలను అందించడానికి మారుమూల ప్రాంతాలకు చేరుకుంటారని సంస్థకు ప్రోత్సాహాన్ని ఇస్తారనీ వారు దేశానికి సేవ చేయగల వేదికను కలిగి ఉన్నారని "పౌరుడే ముందు" అని గుర్తుంచుకోవాలని అన్నారు. స్వావలంబన కలిగిన అభివృద్ధి చెందిన భారతదేశాన్ని తయారు చేయడంలో యువత సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ లక్ష్యమని ఇది దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు. అంతకుముందు, గుంతకల్ రైల్వే డిఆర్ఎం చంద్ర శేఖర్ గుప్తా ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, బిజెపి మాజీ అధ్యక్షుడు సందే రెడ్డి శ్రీనివాసులు, బిజెపి నాయకులు పి చలపతి, బిజెపి పార్లమెంటు అధ్యక్షులు లలిత, బిజెపి పార్లమెంట్ అంకాల రెడ్డి బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రైళ్లను పునరుద్ధరించండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: తాడిపత్రి రైల్వే స్టేషన్లో ఆగని, కొన్ని రద్దయిన రైళ్లను పునరుద్ధరించాలని రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై.రామాంజనేయులు శనివారం గుంతకల్లు పట్టణంలో రోజ్ కార్ జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. తాడిపత్రి ప్రాంతంలో అనేక పరిశ్రమలు, పర్యాటక ప్రాంతాలు, అనేక పంటల ఎగుమతిలో తాడిపత్రి రైల్వే స్టేషన్ ముందంజలో ఉందన్నారు. తాడిపత్రి ప్రాంతం నుంచి అనేక ప్రాంతాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. అలాగే తాడిపత్రి నుంచి నిత్యం వేలాదిమంది ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు. కావున తాడిపత్రి రైల్వే స్టేషన్లో కొన్ని రైళ్లను ఆపడం లేదు. కొన్ని రద్దయిన వాటిని పునరుద్ధరించాలని కోరారు. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాధర్, నారాయణస్వామి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, జూలై 2025

సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

సీపీఐ నాయకుల ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో సిపిఐ జిల్లా రెండవ మహాసభలను జూలై 31వ తేదీ, ఆగస్టు 1వ తేదీ (రెండు రోజులపాటు) విజయవంతం చేసేందుకు సిపిఐ నాయకులు విశేష కృషి చేస్తున్నారు. కొన్ని రోజులుగా పట్టణంలోని 40 వార్డులలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, జింక చలపతి, రవికుమార్, వెంకటరమణ, వెంకటస్వామి తోపాటు సిపిఐ అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొని కరపత్రాలను పంచుతూ, ప్రజలను ఆహ్వానిస్తూ, జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల నుండి కూడా మంచి స్పందన వస్తున్నదని, డబ్బును కూడా విరాళంగా సిపిఐ నాయకులకు అందజేయడం మాకెంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లా మహాసభలో పట్టణంలోని వివిధ విభాగాల కార్మికుల సమస్యలు, పట్టణ ప్రజల సమస్యలు, చర్చించి, ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సమస్యలను విన్నవించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేస్తున్నారు.

మహా సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-నల్లమాడ : ఈ నెల 31, ఆగస్టు 1వ తేదీన నిర్వహించే శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ రెండవ మహా సభను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వలపి వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రములోని సీపీఐ కాలనీలో రెండవ మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల జాయింట్ సెక్రెటరీ నాగేంద్ర. గంగాధర కేశవ. రామాంజి. రాజు. సురేష్. వెంకటేష్. రమణ పాల్గొన్నారు.

భారీగా తరలిరండి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని సిపిఐ కాలనీ నందు సిపిఐ పట్టణ 3 శాఖల మహాసభలు శనివారం సమివుల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ హాజరై మహాసభ ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈనెల 15వ తేదీ హిందూపురం పట్టణంలో సిపిఐ పట్టణ మహాసభలు నిర్వహించబడనని, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. అలాగే ఈ నెల 31వ తేదీ జిల్లా మహాసభల బహిరంగ సభ ధర్మవరం పట్టణం నందు జరుగునని, సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభ, మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక.... సిపిఐ1 శాఖ కార్యదర్శిగా సమీవుల్లా, 2వ శాఖ కార్యదర్శిగా కమల్ భాష, 3వ శాఖ కార్యదర్శిగా ఇమ్రాన్, సహాయ కార్యదర్శులుగా సబిరా, అనూష, ఆసియా భాను, కార్యవర్గ సభ్యులుగా జిలాన్, దస్తగిరి,ఫైరోజ్, శివ, చంద్రకళ, యూనుస్, సిద్ధిక్,లను శాఖ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు మారుతీ రెడ్డి, చలపతి, జబివుల్లా, సమితి సభ్యులు నౌషాద్, సురేష్, జియా, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: జిల్లా 2వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఓబుల దేవర చెరువు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కరపత్రాలను విడుదల చేశారు.. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యం. చలపతి నాయుడు మహిళా సంఘం నాయకురాలు రత్నాబాయిలు మాట్లాడుతూ ధర్మవరం పట్టణాన్ని ఎరుపుమయం చేయాలని పిలుపునిచ్చారు. మండల సహాయ కార్యదర్శులు సుధాకర్, రవికుమార్ నాయకులు రామచంద్ర, వెంకటేష్, దేవేంద్ర, రేణుక, తిరుపాలు, అనసూయమ్మ వీరప్పన, ఈరప్ప పాల్గొన్నారు.

సంక్షేమాన్ని నిలబెట్టే పాలన .. మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో రెండవ రోజు ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగించారు. అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ, ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచారు. 18వ వార్డు రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర 19వ వార్డు ఇందిరా నగర్, 20వ వార్డు పీఆర్టీ వీధి వరకు సాగింది. గడప గడపకీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, అధికారులతో కలసి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ప్రజలలో విశ్వాసాన్ని కల్పించింది. ఈ పాదయాత్రలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్ కూడా పాల్గొన్నారు. ఇందిరా నగర్ ప్రాంతంలోని ఓ లాండ్రీ దుకాణం వద్ద మంత్రి స్వయంగా ఇస్త్రీ పెట్టె పట్టుకుని అక్కడి నివాసితుని చొక్కాను ఇస్త్రీ చేశారు. చిన్నతనంలో నేనే బట్టలు ఉతికి, నేనే ఇస్త్రీ చేసుకునేవాడిని, నేనెక్కడి నుంచి వచ్చానో ఎప్పటికీ మర్చిపోనని మంత్రి తెలిపారు. ఇంటి పట్టా ఉన్నా ఇల్లు లభించకపోవడం, మురికి కాలువల సమస్యలు, సీసీ రోడ్ల అవసరం, జనావాసాల్లో జంగిల్ క్లియరెన్స్, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి వంటి అంశాలపై ప్రజలు మంత్రికి తెలియజేశారు. ఇందుకు స్పందనగా మంత్రి త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే టిడికో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్లు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గాంధీనగర్ ప్రాంతంలో రైల్వే లైన్ పక్కనున్న ఇంటి స్థలాలకు రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మాణం అంశాన్ని పరిశీలించి, తగిన ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తల్లికి వందనం వంటి పథకాలు చాలా మందికి అందకుండా ఉన్నాయన్న అంశంపై స్పందిస్తూ, ప్రతి అర్హుడికి సంక్షేమం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాల్లో రాజకీయ వివక్ష ఉండదన్న నమ్మకాన్ని మంత్రి కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వాటర్ సప్లైలో పనిచేస్తున్న 538 మంది కార్మికులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మూడు నెలలుగా వేతనాలు అందకపోతున్న సమస్యను విన్నవించుకున్నారు. మంత్రి సమస్యను సీరియస్‌గా పరిగణించి వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖలను ఆదేశించారు. విలేకరులతో గత ఏడాది రాష్ట్ర ప్రజలకు దక్కిన విజయాన్ని జూన్ నెలలోనే దీపావళి వచ్చిందన్నట్లుగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నాయకత్వం, పవన్ కళ్యాణ్ సహకారం, నరేంద్ర మోదీ, మద్దతుతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం విజయా లను ప్రజలముందు ఉంచారు.

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య పరిష్కారం

గాంధీ నగర్‌లోని రైల్వే గేట్ ప్రాంతంలో చెత్త చెదారం పేరుకుపోయి, దోమలతో రోగాలు వస్తున్నాయని అపరిశుభ్రత నెలకొందని అక్కడి ప్రజలు తెలపడంతో, అధికారుల ద్వారా రెండు గంటల్లోనే జేసీబీని తెప్పించి ఆ సమస్యను మంత్రి సత్యకుమార్ పరిష్కరించారు. ఈ ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఆర్థిక ఇబ్బంది ఉన్నా ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం

ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర తాడిమర్రి : మండల పరిధి లోని శివంపల్లి గ్రామంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ శనివారం సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గడం లేదని అన్నారు.. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇంట్లో ఎంత మంది ఉన్నారు.. ఎవరెవరికి ఏ ఏ పథకాలు అందుతున్నాయన్నది వివరించారు. చాలా చోట్ల సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తమైంది. కొంత మంది పథకాలు రాలేదని చెప్పగా.. అందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. తాము చేసింది చెప్పుకోవడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ప్రస్తుతం ప్రజలు చెబుతున్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. కనీసం రాష్ట్రానికి అప్పులు పుట్టే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు వచ్చాక.. ఈ పరిస్థితుల్ని చక్కదిద్దుతున్నారన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. ఇటు సంక్షేమ పథకాలు అమలు చేయడంలోనూ, అటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇందుకు ప్రజల సహకారం కావాలని అన్నారు. మరోవైపు తాడిమర్రి మండలంలోని నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. సుపరిపాలన కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే పార్టీ ఉపేక్షించదన్నారు. కచ్చితంగా ఎవరి బాధ్యత వారు పార్టీలో నెరవేర్చాల్సిందేనని.. ఇది ప్రజల వద్దకు వెళ్లేందుకు మంచి అవకాశం అని శ్రీరామ్ నాయకులతో అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కుచి రాము, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్షవర్ధన్, మండల నాయకులు పక్కిరారెడ్డి అల్లే కుళాయి రెడ్డి, పిన్నదర్రి విశ్వనాథ్, మర్రిమకులపల్లి జనార్ధన్, నిడిగల్లు భూషణ్, చంద్రశేఖర్, కునుకుంట్ల శ్రీనివాసరెడ్డి, ఎల్లప్ప, ఒబిలేసు తాడిమర్రి భాస్కర్ గౌడ్, పక్కిరిగాల్ల గణేష్, ఆర్య వైశ్య నాయకులు ప్రసాద్ గంగాధర్, ప్రవీణ్ వినోద్‌కుమార్, ప్రజ్వాల్ మండల యువ నాయకులు శివంపల్లి అల్లే కుల్లాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఏడు శనివారాల వ్రతం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతములు ప్రారంభమయ్యాయి. 30 మంది మహిళలచే ఈ వ్రతమును నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ లు వ్రతమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అర్చకులు వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించారు. 30 మంది మహిళలు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముందు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో వ్రతం నిర్వహింపజేశారు.

స్టేమిని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం చేపట్టిన స్టెమ్మి కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఫై రోజా బేగం తెలిపారు. మండలంలోని పోతుకుంట లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎస్.వినయ్‌కుమార్ కుటుంబాన్ని కలిసి మృతికి గల కారణాలపై వారు ఆరా తీశారు. బీపీ, షుగర్, గుండె జబ్బులు, ఇతర సంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు తమకున్న సమయంలో యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని తెలిపారు.గుండె జబ్బులపై రాష్ట్ర ప్రభుత్వం స్టెమ్మి అను కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, సద్వినియోగం చేసుకున్నప్పుడే పూర్తి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ పుష్పలత, డాక్టర్ దిలీప్, సూపర్వైజర్లు రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్ హెచ్పి గౌతమి, ఏఎన్ఎం శ్యామల, హెల్త్ అసిస్టెంట్ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

కార్యకర్తలు, నాయకులే పార్టీకి మూల స్తంభాలు

విశాలాంధ్ర-ధర్మవరం: వైసీపీ పార్టీకి కార్యకర్తలు నాయకులే మూల స్తంభాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం కేతిరెడ్డి స్వగృహంలో ఇటీవల వైసీపీ మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన చందమూరి నారాయణరెడ్డికు, 37వ వార్డు ప్రజలు కార్యకర్తలు, పట్టణంలోని కౌన్సిలర్లు, సీనియర్ జూనియర్ నాయకులు కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ఇంతటి పదవిని నాకు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతూ గజమాలతో ఘనంగా సత్కరించారు. చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా మున్సిపల్ కౌన్సిలర్‌గా ధర్మవరం ప్రజలకు సమస్యలపై పోరాటం చేసి ఎన్నో విజయాలను సాధించామని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు కూడా నిరుత్సాహపడరాదని, ప్రజలు మన వెంట ఉన్నారని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాలిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్ ,రంగస్వామి, బాలం గోపాల్, కత్తే పెద్దన్న, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, మిద్దె మల్లికార్జున, రామలింగం గౌడ్ చిన్న నారాయణరెడ్డి బాల నరసింహులు, కడవల ఈశ్వర్, బొమ్మన, మద్దిలేటి, జింక కంబగిరి, చెన్న ప్రసాద్, లోకేష్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు ఉగ్రవాదుల్లా పేట్రేగిపోతున్నారు..

మంత్రి సవిత

విశాలాంధ్ర- పెనుకొండ: ఉగ్రవాదుల్లా వైసీపీ నాయకులు పెట్రేగిపోతున్నారని, ఆ పార్టీ కార్యకర్తలకు నరకండి, చంపండి అంటూ ప్రజలపైకి ఉసిగొల్పుతున్నారని రాష్ట్ర మంత్రి ఎస్.సవిత మండి పడ్డారు. రేషన్ బియ్యం దోచేసి పేదల కడుపుకొట్టిన ఘనుడు పేర్ని నాని అని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అయిదేళ్ల పాటు పాలన సాగించిన వైసీపీ నాయకులు అధికారం శాశ్వతం కాదన్న సత్యాన్ని తెలుసుకోకుండా చట్టాలను, నిబంధనలను అతిక్రమించి అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆనాటి అక్రమాలు బయటపడుతుండడంతో, వారి వెన్నులో చలిపుడుతోందని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంటే అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు వణికిపోతున్నారు. జైలుకెళ్లాల్సి వస్తోందనే భయంతో కూటమి ప్రభుత్వంపైనా, అధికారులపైనా, ప్రజలపైనా కక్ష పెంచుకున్నారన్నారు. దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. రప్పా... రప్పా అని ఒకడు నరికేస్తామం టుంటే, చీకట్లో కన్నుకొడితే పని అయ్యిపోవాలి.. అని మరొకడు అంటున్నాడని అన్నారు. చివరికి జగన్ కూడా రప్పా.రప్పా అని నరికితే తప్పు ఏముంది...? అని అంటున్నాడన్నారు. దళితుడైన సొంత పార్టీ కార్యకర్తను కారు కింద వేసి తొక్కించాడన్నారు. పేదల కడుపుకొట్టి రేషన్ బియ్యం దోచేసిన వైసీపీ నాయకుడు పేర్ని నాని కూడా నోరు పారేసుకుంటున్నాడని మండిపడ్డారు. పౌరసరఫరాల సంస్థకు అద్దెకు ఇచ్చిన గోదాములో నిల్వ ఉంచిన 4 వేల రేషన్ బియ్యం బస్తాలను పేర్ని నాని మాయం చేశాడని, ఇదే విషయమై కోర్టులో కూడా కేసు నడుస్తోందని తెలిపారు. మరో వైసీపీ నాయకుడు మహిళా ఎమ్మెల్యేను దూర్భాషలాడాడన్నారు.ఎంత రెచ్చగొట్టినా కూటమి నాయకులు రాష్ట్రాభివృద్ధే తమ లక్ష్యమని వెల్లడించారు.

డ్రోన్ కెమెరా సాయంతో పేకాట స్థావరాలపై నిఘా

విశాలాంధ్ర గుడిబండ : గుడిబండ మండల వ్యాప్తంగా పేకాట రాయుళ్లు పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకొని జూదం నిర్వహిస్తున్న స్థావరాలపై పోలీసు శాఖ డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యేక నిఘా పెట్టింది. ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు గుర్తిస్తే పట్టుపడితే తీవ్రమైన చర్యలు ఉంటాయని ఎస్సై రాజకుల్లాయప్ప హెచ్చరించారు.ఇప్పటికైనా జూదరులు ప్రత్యామ్నాయ ఉపాధిని ఎంచుకొని, ఈ వ్యసనానికి దూరంగా ఉండాలని కోరారు.

వైసీపీ నాయకుల్లో ఏమాత్రం మార్పు లేదు

పేర్ని నాని వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే కందికుంట

విశాలాంధ్ర-కదిరి: ఏడాది కాలమైన వైసిపీ నాయకులలో ఏ మాత్రం మార్పు లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి పేర్ని నాని కన్నుకొడితే చీకట్లో పనులు రప్పా రప్పా జరిగిపోవాలనే వ్యాఖ్యలను ఖండించారు. ఎవరినీ భయపెట్టాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదని వ్యవస్థలను నడిపే క్రమంలో ఏ పార్టీ వారైనా తప్పు చేస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. అనంతరం మున్సిపాలిటీలో 18వ వార్డులో సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 విజన్ లో భాగంగా ఏపీని ప్రపంచ పాఠంలో నంబర్-1 స్థానంలో నిలిపేందుకు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే అతి త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా పిఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు. మండలం పరిధిలోని కేసాపురం పంచాయతీలో నిర్వహించిన ఇంటింటికి తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులను రప్పించి పది నిమిషాల్లోనే నీటి సమస్యను తీర్చడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమం కొనసాగుతోందని తెలియజేశారు. ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు రెండు రిజర్వాయర్లకు హంద్రీనీవా సుదల స్రవంతి ద్వారా తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు.

ధర్మవరం కళాకారిణికి ఘన సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణానికి చెందిన కళాకారిణి, రచయితగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతూ గిన్నిస్ బుక్ హోల్డర్ గా ఉన్న సోమిశెట్టి సరళ మరో సత్కారం కైవసం చేసుకున్నారు. తెనాలి లోని ఆర్ఎల్ పేటలో గల కళ్యాణ మండపంలో పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన నాలుగవ వార్షికోత్సవ వేడుకలకు సోమిశెట్టి సరళనును ఘనంగా సత్కరించడం జిల్లాకే మంచి గుర్తింపు తెచ్చింది. ఈ సందర్భంగా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఆమె మంచి గుర్తింపు పొంది, ఎన్నో సత్కారాలు పొందడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇటువంటి వారిని మా తెనాలి తరపున సత్కరించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. సోమిశెట్టి సరళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం, జానపద గీతాలు, ఇతరత్రా నాట్య ప్రదర్శనలు చేయడంలో ఆమెకు ఆమే సాటి అన్నారు. తదుపరి పివిడబ్ల్యూఏ అధ్యక్షులు శివరామకృష్ణ, అడిషనల్ కమిషనర్ ఐటీ శాఖ హైదరాబాద్ కోటేశ్వరి, రాయలసీమ యూనివర్సిటీ కర్నూల్ వైస్‌ఛాన్సులర్ వెంకట బసవరావు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి రామతీర్థ, రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ నాగేశ్వరరావు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విద్యాసాగర్ విజయవాడ వారి చేతుల మీదుగా ఘనంగా సోమిశెట్టి సరళను సత్కరిస్తూ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం కళాకారులు సోమిశెట్టి సరళకు శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

భర్త, అత్త మృతితో దిక్కుతోచని స్థితిలో కుటుంబం

ఆపన్నహస్తం అందించిన బహుజన చైతన్య వేదిక

విశాలాంధ్ర- పెనుకొండ : పట్టణంలోని ఎగువుగడ్డలో ఎం.అరుణకు మానసిక వికలాంగుడైన కుమారుడు, వృద్ధురాలైన తన అమ్మమ్మతో కలిసి దిక్కుతోచిన స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు. దురదృష్టవశాత్తు గత నెల జూన్‌లో అరుణ భర్త నాగరాజు, అత్త ముత్యాలమ్మల ఇరువురు 4,5 తేదీల్లో మరణించారు. అప్పటినుండి అరుణ మానసిక వికలాంగుడైన కుమారునితో వృద్ధురాలైన తన అమ్మమ్మ వీరి ఆలనా పాలన చూసుకుంటూ కుటుంబ భారాన్ని అష్ట కష్టాలు పడుతూ బతుకు బండిని లాగిస్తున్నదని.. శనివారం బహుజనం చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడ, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ దృష్టికి రాగా స్పందించి బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులు అందించారు. కొల్లప్ప ఆర్థిక సహాయం అందజేశారు. మంత్రి సవితమ్మతో పెన్షన్ వచ్చే విధంగా మాట్లాడుతామని తెలిపారు. దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రొద్దం బాబు ప్రసాద్, పెనుకొండ రవికుమార, కోల్లప్ప, గంగాధర్, తిరుపతయ్య, ఆంద్రూస్, వెంకటేష, ఆటో లక్ష్మణ్ నాయక్. అంజి తదితరులు పాల్గొన్నారు.

అల్లాపల్లి సింగిల్ విండో అధ్యక్షుడిగా శివారెడ్డి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : అల్లాపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా టిడిపి సీనియర్ నాయకులు బోయపల్లి శివారెడ్డి నియమితులయ్యారు. అలాగే సొసైటీ డైరెక్టర్లుగా మద్దుకవారిపల్లి బాలు, సున్నంపల్లి నారాయణప్ప ఎంపికయ్యారు. నూతన అధ్యక్షుడు బొళ్లం శివారెడ్డి మాట్లాడుతూ ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల కళాశాలలో శనివారం విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మాజీ కన్వీనర్ మద్దనకుంటప్ప, లాయర్ శివకుమార్, తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మండల మైనార్టీ నాయకుడు షబ్బీర్, పాల్గొన్నారు.

లేపాక్షి శిల్పకళ మహాద్భుతం..

మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ వాణి దేవి

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శిల్పకళ ఆలయం మహా అద్భుతమని భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ వాణి దేవి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆమె లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించారు. ఆమెకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఘనంగా ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గైడ్ విరుపన్న ఆమెకు దేవాలయంలోని విశిష్టతను తెలియజేశారు. దేవాలయంలోని వేలాడే స్తంభం ఏడు చెరువుల నాగేంద్రుడు నాట్యమండపం వటపత్ర సాయి తదితర విషయాలను తెలుసుకున్నామే ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయంలోని ఆశీర్వాద మండపంలో ఆమెకు దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున చైర్మన్ రమానందం ఘనంగా సత్కరించారు. అనంతరం ఏకశిలా నంది వద్ద కొద్దిసేపు చైర్మన్ తో దేవాలయ నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని పోతుకుంట గ్రామములో గల సచివాలయం లో శనివారం ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు దేవలం హరి తెలిపారు. శనివారం మాట్లాడుతూ శిబిరంలో బీపీ, షుగరు, ఈసీజీ పరీక్షలను ధర్మవరం గండి కోట ఆస్పటల్ డాక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి ద్వారా 156 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులు అందించా మన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం తన పర్యటనలో భాగంగా రావడం ఇక్కడ జరుగుతున్న వైద్య శిబిరం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన ఎంఆర్పిఎస్ నాయకులు కేశగాల వెంకటేష్ జయశంకర్ ప్రదీప్ గణేష్ కళ్యాణ్ తదితర నాయకులు ఆయన్ను కలిసి నియోజకవర్గంలో ఎక్కడా అంబేద్కర్ భవనం లేదని భవన నిర్మాణానికి స్థలం కేటాయించి, ప్రభుత్వ నిధులతో భవనాన్ని నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని ఎర్రగుంట ఎల్ సి కె పురమునందు గతంలో ప్రభుత్వం వారు నడుపుతున్న పాలకేంద్రం ప్రస్తుతం మూత పడిందని, కాబట్టి సర్వేనెంబర్ 649లోని ఖాళీగా ఉన్న ఆ స్థలాన్ని అంబేద్కర్ భవనం నిర్మించే దిశగా సహకరించాలని కోరారు. అనంతరం మంత్రి స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులదే..

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థుల భవిష్యత్తుకు మంచి అవకాశం తల్లిదండ్రులు ఇవ్వాలి అని అక్షర సుధా నవోదయ, మోడల్ స్కూల్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కే. సాయిప్రసాద్ తెలిపారు. 15 సంవత్సరాలుగా పట్టణంలో మా కోచింగ్ ద్వారా వందలాదిమంది విద్యార్థులు నవోదయ, మోడల్, జవహర్లాంటి ప్రభుత్వ వసతి గృహాలలో మంచి చదువును కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ, పట్టణ ప్రాంత వాసులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే కుటుంబంలోని పిల్లలు మంచి విద్యతో పాటు చక్కటి భవిష్యత్తు, ఉజ్వలమైన ఉద్యోగం లభిస్తుందని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 13, జూలై 2025

విద్యార్థుల భవిష్యత్తుకు మంచి అవకాశం ఇవ్వాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థుల భవిష్యత్తుకు మంచి అవకాశం తల్లిదండ్రులు ఇవ్వాలి అని అక్షర సుధా నవోదయ, మోడల్ స్కూల్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కే. సాయి ప్రసాద్ ఓ ప్రకటనలో శనివారం తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పట్టణంలో జవహర్, నవోదయ, మోడల్ స్కూల్, ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలకు గాను మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే మా కోచింగ్ ద్వారా వందలాదిమంది విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తూ నవోదయ, మోడల్, జవహర్లాంటి ప్రభుత్వ వసతి గృహాలలో మంచి చదువును కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ, పట్టణ ప్రాంత వాసులకు సరి అయిన అవగాహన లేకపోవడం వల్ల ఇటువంటి అవకాశాలను జారవిడుచుకుంటున్నారని తెలిపారు. ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే కుటుంబంలోని పిల్లలు మంచి విద్యతోపాటు చక్కటి భవిష్యత్తు, ఉజ్వలమైన ఉద్యోగము లభిస్తుందని తెలిపారు.

ఆలేరు విజయలక్ష్మి వైకుంఠ సమారాధన

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం పరిధిలోని గరుడచేడు గ్రామంలోని వైయస్ పార్టీ సీనియర్ నాయకులైన ఆలేరు గోపాలరెడ్డి వారి శ్రీమతి ఆలేరు విజయలక్ష్మి వైకుంఠ సమారాధన కార్యక్రమాలో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, అనంత వెంకట్రామిరెడ్డి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండలం పార్టీ పెద్దలు,నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు అభిమానులు, అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పురం వాసి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక

విశాలాంధ్ర - హిందూపురం: ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ కోపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా యూనిట్ అధ్యక్షులుగా ఈ నెల 11వ తేదీన హిందూపురానికి చెందిన పీహెచ్. శ్రీరాములు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడంతో సభ్యుల, ఉద్యోగుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానన్నారు.

ఉత్తమ ఏఎన్ఎంగా వనజ్యోతి

విశాలాంధ్ర-ఉరవకొండ: మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు, మరియు గర్భవతులకు, బాలింతలకు, 5సంవత్సరాల పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడంలోను అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసావాలు జరిగేటట్లు కృషి చేసినందుకు గాను వజ్రకరూరు మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన వనజ్యోతి ఉత్తమ ఏఎన్ఎమ్ గా ఎంపికైంది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు అందించినందుకు గాను ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఏఎన్ఎం గా అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ దేవి, చేతుల మీదుగా వన జ్యోతికి ప్రశంసా పత్రం నగదు అవార్డును అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఏఎన్ఎం వనజ్యోతి మాట్లాడుతూ వజ్రకరూరు మండల వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, వైద్య సిబ్బంది ప్రోత్సాహంతోనే ఈ అవార్డు ను అందుకోవడం జరిగిందన్నారు. ఈ సత్కారాలు అవార్డులు మరింత బాధ్యతను పెంచుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డెమో అధికారులు త్యాగరాజు, గంగాధర్, వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దర్ వలి, సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, సూపర్వైజర్ సుశీలమ్మ, నాగ శంకర్, పలువురు ఏఎన్ఎంలు పాల్గొని వనజ్యోతిని అభినందించారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహొబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నా రు. కార్యనిర్వాహణాధికారి రమేష్ బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కసాపురం ఆలయ ఉద్యోగిపై చర్యలు

విశాలాంధ్ర-గుంతకల్లు: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో బి.రామాంజనేయులు అనే ఉద్యో అవినీతికి పాల్పడినందుకు ఆలయ ఈవో వాణి శనివారం తాత్కాలికంగా ఉద్యోగం నుండి తొలగించారు. ఆలయ అధికారులు తెలిపిన వివరాల మేరకు రామాంజనేయులు ఆలయ అన్నదాన సత్రంలో కొందరు భక్తులు సమర్పించిన అన్నదానా విరాళాలకు రసీదులు ఇవ్వకుండా విరాళాల స్వాహా చేయడాన్ని తెలుసుకున్న ఆలయ ప్రధాన అధికారి ఆ ఉద్యోగరీ తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారు. శనివారం కొందరు భక్తాలను నిత్యాన్నదానానికి,పల్లకి సేవకుఅర్పించిన విరాళానికి ఇచ్చిన నగదు నగదును తన జేబులో వేసుకొని రసీదు ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారు. ఇది గమనించిన భక్తాదులో ఆలయ ఈవో వానికి ఫిర్యాదు చేయడంతో తక్షణమే ఆమె విచారణ జరిపించి అతడిపై చర్యలు తీసుకున్నారు.

ఆలయానికి ఫ్యాన్లు, బల్బులు వితరణ

విశాలాంధ్ర-గుంతకల్లు : రాయలసీమలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వ్యక్తి నెట్టికంటి స్వామి సన్నిధానంకి వచ్చే భక్తుల కు ఉపయోగ అర్థమై ఫ్యాన్లు ఎల్ఈడి బల్బులు బహుకరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మహా పుణ్యక్షేత్రం అయినటువంటి ఆలయానికి పార్కులో బల్బులు లేని కారణంగా ఓ సమస్య, స్వామివారి సత్రాలలో ఫ్యాను లేని కారణంగా గమనించి స్వామి వారితో తలుచుకున్న కోరిక నెరవేరినందుకు మేరకు ఈ కార్యక్రమం చేస్తున్నారని దాత తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరెన్టెంట్ వెంకటేష్, ఆలయ సిబ్బంది ఏఈఓ ఓంకారం వెంకటేశ్వర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం గురించి మంత్రితో చర్చలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో ఆగస్టు నెలలో జరగబోయే శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవం పురస్కరించుకుని జరగవలసిన ఏర్పాటు గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మని శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు కలిసిన ఘనగిరి సేవా సంఘం సభ్యులు, పట్టాభిషేక మహోత్సవ ఉత్సవాలు నిర్వహించు విధానము ఎక్కడ నిర్వహించాలి ప్రభుత్వ సహాయం గురించి మంత్రి సవితమ్మ తో చర్చించారు. పట్టాభిషేక మహోత్సవాలు గురించి ఘనగిరి సేవా సంఘం బలిజ సేవా సంఘం మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

ఇష్టానుసారంగా

అంగన్‌వాడి బడులు

పాఠశాలకు తాళాలు
పట్టించుకోని సూపర్వైజర్స్
అందిస్తున్న పౌష్టికాహారం ఏమైనట్లు

విశాలాంధ్ర-కణేకల్లు: రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి సెంట్రల్ ధ్వార చిన్న పిల్లలకు చదువులు చెబుతూ పౌష్టికా ఆహారాన్ని అందించి ఉన్నత స్థాయికి తేవాలని ఉద్దేశంతో అంగన్వాడి పాఠశాలను నడిపిస్తునది. కానీ కొందరు అంగన్వాడి కార్యకర్తలు నిర్లక్ష్యం కారణంగా అంగనవాడి సెంటర్లను సూపర్వైజర్ చేసే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాఠశాలలకు తాళాలు వేసి ఇష్టానుసారంగా చేస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపించారు. శనివారం స్థానిక సెంటర్లను వెళ్లి చూడగా 5, సెంటర్ మరియు 10. 3. సెంటర్లు తలుపులు వేసి తాళాలు వేశారు. ఆరో సెంటర్లో ఒక పిల్లవాడు కూడా లేరు 12, 6 సెంటర్ల వాళ్ళు బాతాఖానీ కొడుతూ కాలక్షేపాలు చేస్తున్నారు. కానీ వీరికి ప్రభుత్వం నుండి వస్తున్న పౌష్టికాహారం గాని వివిధ ఆహారం సామగ్రి గాని ఏమైనట్లు అని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ సెంటర్ లపై ప్రతిరోజు సూపర్వైజింగ్ చేసే అధికారులు వెళ్లకపోవడం వల్లనే ఇలా ఇష్టానుసారంగా అంగనవాడి సెంటర్ నడుస్తున్నాయని తెలుస్తున్నది. పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం కూడా సరిగ్గా లేదని పలువురు ఆరోపించారు. ఆరో సెంటర్లో గత డిసెంబర్ నుండి ఆయాలేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగనవాడి సెంటర్లను పర్యవేక్షణ జరిపి నాణ్యమైన చదువు ఆహారం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

సిడిపిఓ నాగమణిని వివరణ : మాధ్యమాల ద్వారా పాఠశాలలకు తాళాలు వేసిన ఫోటోలు వచ్చాయని వీటి పైన జూమ్ మీటింగ్లో మాట్లాడానని అంగన్వాడీ సెంటర్లకు సరిగా రాకపోయినా ఆహారం సరిగ్గా అందించకపోయినా వీరికి మెమోలు అందిస్తామని ఆమె తెలిపారు.

కామ్రేడ్ వెంగమ నాయుడు ఆశయాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్మించి, అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ వెంగమనాయుడు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు అన్నారు. శనివారం కళ్యాణదుర్గం సిపిఐ ఆఫీసులో వెంగమనాయుడు 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ వెంగమనాయుడు భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేద ప్రజలకు భూమి దక్కాలని అనేక పోరాటాలు చేశారు అన్నారు. సాగు నీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయాలని, అనేక ఉద్యమాలు నిర్మించి ప్రత్యక్షంగా పాల్గొన్నారు అన్నారు. వ్యవసాయ కూలీల కూలి పెంపు కోసం, పేదలకు నివేశన స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారు అన్నారు. రెండుసార్లు సిపిఐ జిల్లా కార్యదర్శిగా సేవలు అందించారు అని, ఫ్యాక్షన్, హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలలో పాల్గొన్న ఆయనను కొంతమంది కిరాయి హంతకులు హత్యగావించడం దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఓంకార్ బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, సెట్టూరు మండల కార్యదర్శి జయరాములు సిపిఐ సీనియర్ నాయకులు బికే గోపాల్, రామకృష్ణ, నాయకులు ఈరన్న, రామదాసు ఏఐవైఎఫ్ నాయకులు తిలక్ మహిళా సమాఖ్య నాయకురాలు కవిత ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు నీటిని విడుదల చేయాలి

విశాలాంధ్ర-కూడేరు: మండలంలో వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతిందని వెంటనే పిఎబిఆర్ కుడి కాలవకు. నీటిని.వదిలి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తిలో డిమాండ్ చేశారు. శనివారం కడదరకుంట పొలంలోని బోర్లు కింద వేసిన పంటలు బోర్లు ఎండిపోవడంతో వేరుశనగ పంటలు ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓ.నల్లప్ప రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీహెచ్ రాయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉన్న బోర్లలో నీళ్లు బాగా ఉన్నాయని ముందస్తు వర్షాలు వస్తున్నాయని ఆశతో రైతులు ముందస్తుగా వేరుశనగ పంట సాగు చేసుకుంటే వర్షాలు రాక బోర్లలో నీళ్లు ఎండిపోయి వేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. పీఏబీఆర్ డ్యాం ద్వారా కూడేరు మండలంలోని ముద్దులాపురం ఇప్పేరు చెరువులకు నీళ్లు వచ్చినట్లయితే ఈ ప్రాంతంలోని బోర్లన్నీ నిండి పుష్కలంగా నీళ్లు వస్తాయని ఎంతో ఆశతో లక్షల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వ్యవసాయ పంటలు సాగు చేశారన్నారు. అయితే వర్షాలు రాకపోవడంతో కాలువకు నీళ్లు రాకపోవడంతో బోర్లన్ని ఎండిపోయినాయని ఎద్దుపల్ల నారాయణ ఓబులేసు లక్ష్మీనారాయణ వేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే పీఏబీఆర్ డ్యాం ద్వారా ముద్దలాపురం ఇప్పేరు అరవకురు చెరువులకు నీళ్లు వదిలి నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరప్ప, వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కరీం సాబు, మేకల పెద్దన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రామప్ప నాయక్‌ను అభినందించిన రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర-కూడేరు: జైభీమ్ రావ్ భారత పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన.ఆర్ రామప్ప నాయక్‌ను జైభీమ్ రావ్ భారత పార్టీ స్టేట్ సెక్రటరీ గట్టు రామాంజనేయులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా, గట్టు రామాంజనేయులు మాట్లాడుతూ.రామప్ప నాయక్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువ కావడానికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలపై ఇరువురు నాయకులు విస్తృతంగా చర్చించారు. జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదును పెంచడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను .విస్తరించడం, మరియురాబోయే.ఎన్నికలలో పార్టీ విజయానికి అవసరమైన వ్యూహాలపై వారు ప్రధానంగా దృష్టి సారించారు. రామప్ప నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,జిల్లాలో పార్టీ లక్ష్యాలను చేరుకోవడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు మార్గదర్శకత్వం జిల్లాలో పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ జిల్లా పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రానున్న రోజుల్లో జైభీమ్ రావ్ భారత పార్టీ అనంతపురం జిల్లాలో మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

నూతన గుత్తి రైల్వే ఇన్స్టిట్యూట్ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-గుత్తి: రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికలు 2025-2027 రెండు సంవత్సరాల కాల వ్యవధి సంబంధించి ఈ నెల 15 న మంగళవారం జరగబోయే ఎన్నికలలో భాగంగా శనివారం డీజిల్ బ్రాంచ్ కార్యదర్శి సుభాష్ బాబు ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ గుత్తి శాఖల ఆధ్వర్యంలో డీజిల్ లోకో షెడ్ గుత్తి క్యాంటీన్ పరిసరాలలో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా సభను నిర్వహించారు. డీజిల్ బ్రాంచ్ కార్యదర్శి సుభాష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు పి.కుళ్లాయప్ప,సంఘ్ ఓపెన్ లైన్ బ్రాంచ్ చైర్మన్ డి.నారాయణ ,హెడ్ క్వార్టర్ బ్రాంచ్ చైర్మన్ పి.కృష్ణమోహన్ మరియు గుత్తి మూడు బ్రాంచ్ ల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నికల కొరకు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ రూపొందించిన అజెండా కార్యక్రమాలను ఉద్దేశించి ముఖ్య అతిథి కుళ్లాయప్ప, డీజిల్ షెడ్ బ్రాంచ్ కార్యదర్శి సుభాష్ బాబు వివరంగా అక్కడికి విచ్చేసిన డీజిల్ షెడ్ కార్మికులకు, సూపర్వైజర్ లకు తెలియజేశారు.తదుపరి ఈ ఎన్నికలలో సంఘ్ బలపరిచిన ప్యానెల్ సభ్యులను పరిచయం చేశారు. ఈ ఎన్నికలలో సంఘ్ బలపరిచిన ప్యానెల్ సభ్యుల వివరాలలో డీజిల్ షెడ్ నుండి సెక్రటరీ పదవికి వేణుగోపాల్, జాయింట్ సెక్రటరీ పదవికి పుష్పేంద్ర కుమార్ మీనా,కోశాధికారి పదవికి బి ఎం పవన్ కుమార్,కమిటీ సభ్యులుగా బి గజేంద్ర సింగ్ డీజిల్ షెడ్, చిన్న వెంకటేశులు డీజిల్ షెడ్,సి,డబ్ల్యు యు డిపో నుండి నరేష్ కుమార్,ఆపరేటింగ్ డిపార్ట్మెంట్ నుండి మధు బాబు,రన్నింగ్ స్టాఫ్ డిపార్ట్మెంట్ నుండి రమేష్ నాయక్/లోకో పైలెట్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నుండి రమేష్ పోటీ చేస్తురన్నారు. కార్యక్రమంలో డీజిల్ షెడ్ బ్రాంచ్ కార్యదర్శి సుభాష్ బాబు మాట్లాడుతూ..కార్మిక సోదర సోదరీమణులకు అందరికి విజ్ఞప్తి చేస్తూ వారి యొక్క అమూల్యమైన ఓటును "రైలు ఇంజన్"గుర్తు పై వేసి వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలని, సంఘ్ బలపరిచిన ప్యానెల్ సభ్యులు గెలిచిన తరువాత సభ్యులకు ప్రమాణం చేసినట్లుగా అజెండా కార్యక్రమాలను అన్నింటిని నెరవేర్చుటకు నూతన ఇన్స్టిట్యూట్ కమిటీకి పూర్తి స్వేచ్ఛను సంఘ్ తరపున అందిస్తామని సభాముఖంగా తెలియచేస్తూ,అక్కడికి విచ్చేసిన కార్మికులను ఉద్దేశించి 2024 సంవత్సరంలో డిసెంబర్ లో జరిగిన కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఓటు వేసి వేయించి సౌత్ సెంట్రల్ రైల్వే,గుంతకల్ డివిజన్ లో సంఘ్ ప్రథమ స్థానం అందించి,మూడు రంగుల జెండా ను అగ్రస్థానం లో నిలబెట్టినందుకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల మీద చర్యలు తీసుకోవాలి : శివకుమార్

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని ఘనగిరి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు 2వ శనివారం అయినప్పటికీ తరగతులు నిర్వహిస్తున్నందున ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు శివకుమార్ వెళ్లి విద్యార్థులను తరగతి నుంచి ఇంటికి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి ఇస్తారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ,,పాఠ్యపుస్తకాలు దుస్తులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లాగా పీల్చుకు తాగుతున్న ఘనగిరి విద్యానికేతన్ యాజమాన్యం మీద చర్యలు తీసుకొని, పాఠశాలను సీజ్ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.అదేవిధంగా ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వీడి ప్రైవేట్ పాఠశాలలు చేస్తున్న అధిక ఫీజుల వసూళ్లను ఆపాలని కోరుతున్నాము.ఘనగిరి పాఠశాల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ని కోరుతున్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున పాఠశాల ముందర ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రమేష్,భరత్,కార్తీక్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భీమలింగేశ్వరుడి రథోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: అశేష జనవాహిని భక్తి నీరాజనాల మధ్య వైభవంగా శ్రీ భీమలింగేశ్వరుని రథోత్సవం కమణీయంగా జరిగింది. విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామం లో భక్తుల కోరిన కోరికలు తీర్చే దైవంగా నిలిచిన శ్రీ వేములవాడ భీమలింగేశ్వర స్వామివారి రథోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఉదయం నుండే స్వామి వారి జీవసమాధికి, మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు,అభిషేకాలు, మహా మంగళహారతి తదితర పూజలు జరిపారు. స్వామి వారికి భక్తులు టెంకాయలు, మద్యం నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రథానికి ప్రత్యేక పుష్పలంకరణ చేసారు. బలిహారణ తదితర పూజల అనంతరం ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో తీసుకొచ్చి రథంపై కొలువుదీర్చారు. అనంతరం అశేష జనవాహిణి మధ్య భీమలింగేశ్వరస్వామి వారి రథోత్సవం కమణియంగా జరిగింది. భీమలింగేశ్వర స్వామి నామస్మరణతో గడేకల్లు పులకించింది. ఆంధ్ర రాష్ట్రం నుండే కాక కర్ణాటక నుండి పెద్దఎత్తున భక్తులు హాజరైయ్యారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పేదల పక్షపాతి వెంగమనాయుడు

విశాలాంధ్ర-తాడిపత్రి: పేద ప్రజల పక్షపాతి కామ్రేడ్ వెంగమనాయుడు అని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నెహ్రూ పార్కులో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో కామ్రేడ్ పి.వెంగమనాయుడు 28వ వర్ధంతి సందర్భంగా వెంగమనాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ యాడికి మండల ప్రాంతంలో దున్నేవాడిదే భూమి, భూమి లేని వారికి భూమి ఇవ్వాలని, నిరుపేదలకు ఇంటి స్థలాలు, సాగు నీటి తదితర సమస్యలపై, పేదల పక్షాన నిలబడి ప్రభుత్వాలతో పోరాటం చేసిన గొప్ప నాయకుడని, పేద ప్రజల పక్షపాతి కామ్రేడ్ వెంగమనాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, నాగేంద్ర, సూరి, వెంకటరమణ, నాగార్జున, అబ్రహం,శ్రీనా, రంగస్వామి, సంజీవులు, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి కృషి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని నియోజకవర్గ కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఐదు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు బాధితులు సమస్యల పరిష్కారం కోసం వారి సమస్యలను విని అధికారులతో చర్చించి కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో మంత్రి సవితమ్మ కృషి చేస్తున్నారు. మండల వారీగా పంచాయతీ వారిగా కార్యకర్తలను పిలిచి వారి యొక్క సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

వైకుంఠ సమారాధనలో మెట్టు గోవిందరెడ్డి

విశాలాంధ్ర-కణేకల్లు: వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో శనివారం రోజున రాయదుర్గం వైసీపీ నాయకులు పాల్గొన్నారు. మండలం పరిధిలోని గరుడచేడు గ్రామంలోన వైకుంఠ సమారాధన కార్యక్రమాలో ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, జిల్లా వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, అనంత వెంకట్రామిరెడ్డి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కనేకల్ మండలం పార్టీ పెద్దలు,నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు అభిమానులు, అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు కొండ కింద వీధి కాలనీలో బూత్ కన్వీనర్ బొట్టు శేఖర్, బూతు ఇంచార్జ్ పామి శెట్టి గోపి, ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నియోజకవర్గ అభివృద్ధి గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. గత ప్రభుత్వంలో తాగునీరుకి యాడికి పట్టణ ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు కానీ అస్మిత్ రెడ్డి శాసనసభ్యులుగా గెలిచి నప్పటినుండి యాడికి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చేసినందుకు ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మధురాజ్, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, వెంకటేష్, కేశవ, నంద్యాల రంగస్వామి, యాడికి పొట్టి రవి, కోటషెక్ష ,పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతోందని బొమ్మనహాల్ మండలం తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ చలపతి అన్నారు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శనివారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెదేపా శ్రేణులతో కలిసి వెళ్లారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పింఛన్లు, ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం నిధులు జమ చేశామ న్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సీనా, వన్నూరు స్వామి, ప్రభాకర్ నాయుడు, ఆంజనేయులు, రమేష్, రంగాపురం గోవిందు, తదితరులు పాల్గొన్నారు.